వరంగల్ సభకు పెద్దఎత్తున తరలిరావాలి

కే చంద్రశేఖర్‌రెడ్డి

మెహిదీపట్నం, ఏప్రిల్ 13: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన జరగనున్న రజతోత్సవ మహాసభను విజయవంతం చేయడానికి కార్వాన్ నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పార్టీ సీనియర్ నాయకుడు, అడ్ హక్ కమిటీ సభ్యుడు కే చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం అయన లంగర్ హౌస్‌లో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం, ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎంతో కృషి చేసిందన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి అందించారని అన్నారు. వరంగల్‌లో జరగనున్న రజతోత్సవ మహాసభకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు

గోల్కొండ మహంకాళి ఆలయ చీఫ్ అడ్వైజర్ కమిటీ ఎన్నిక

ఎన్నికైన గోల్కొండ జగదాంబికా మహంకాళి ఆలయ చీఫ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు

మెహిదీపట్నం , ఏప్రిల్ 13 : గోల్కొండ జగదాంబికా మహంకాళి ఆలయ చీఫ్ అడ్వైజరీ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చీఫ్ అడ్వైజర్‌గా సిరుగుమల్లె రాజు వస్తాద్, చీఫ్ లీగల్ అడ్వైజర్‌గా అడ్వకేట్ ఐ. రమేశ్, అడ్వైజర్లుగా డి. నర్సింగ్‌రావు గౌడ్, సీ ఉదయ్ కుమార్, లీగల్ అడ్వైజర్లుగా అడ్వకేట్లు ఎల్ . నాగేందర్రావు, శశికాంత్ తివారి, టీవీ మహేశ్వర రావు, అధ్యక్షులుగా సన్నువెల్లి సత్యం రెడ్డి, ఎం. నాగేశ్వరరావు (నాగన్న) ప్రధాన కార్యదర్శిగా బాల ప్రసాద్ తివారి, సంయుక్త కార్యద దర్శిలుగా కే ఆంజనేయులు, డి. శ్రీధర్ గౌడ్, భోగి పరమేశ్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా జి.రాంబాబుయాదవ్, ఏం ఆనంద్‌కుమార్, టి. వినేశ్ సింగ్, కోశాధికారిగా బొమ్మల శ్రీకాంత్‌చారి ఎన్నికయ్యారు అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా ఈ శ్రీరాములు, నర్సింగ్‌రావు, వీర్ సింగ్, ఎం. శ్రీకాంత్, ఎన్. శ్రీకాంత్, నరసింహారెడ్డి విశాల్ సింగ్ తదితరులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ అడ్వైజర్ సిరుగుమల్లె రాజు వస్తాద్ మాట్లాడుతూ.. గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో ప్రతి సంవత్సరం బోనాలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి అడ్వైజరీ కమిటీ తరపున కృషి చేస్తామని అన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

గోల్నాక డివిజన్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, ఏప్రిల్ 13 : ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గోల్నాక డివిజన్ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. అంబర్‌పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ పార్టీ సన్నాహక సమావేశం ఆదివారం సాయంత్రం స్థానిక ధృవ ఎలైట్ హోటల్‌లో డివిజన్ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భూపతి లక్ష్మణ్‌ల అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్‌లోని ప్రతి బస్తీ, గల్లీ నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో మీటింగ్‌కు రావాలన్నారు. మొదట పార్టీ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను ఆవిష్కరించుకొని తర్వాత గల్లీలు, ఇండ్లపై జెండాను ఎగురవేయాలని సూచించారు. సమావేశానికి వచ్చే వారికోసం ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని అన్నారు. ఆ రోజు డివిజన్ మొత్తం గులాబీమయం కావాలని, ప్రతి కార్యకర్త గులాబీ షర్టు ధరించి రావాలని చెప్పారు. గోల్నాకతో పాటు అన్ని డివిజన్ల నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి రజతోత్సవ బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రెడపాక రాజు, సురేశ్‌గౌడ్, రామాగౌడ్, యూసుఫొద్దీన్, ఆర్కెబాబు, రాజు, గోపాల్‌రెడ్డి, లింగంయాదవ్, అంజయ్యచారి, లక్ష్మణ్‌గౌడ్, నర్సింగ్‌యాదవ్, కె. సత్యనారాయణ, లక్ష్మీపతి, స్వామిగౌడ్, ప్రభాకర్, పల్లవి, స్వరూప, ఉమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గోల్నాక డివిజన్ సన్నాహక సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

కూచిపూడి నృత్యప్రదర్శనలో కళాకారిణులు

రవీంద్రభారతి, ఏప్రిల్ 13: నర్తనం రెండవ వార్షికోత్సవాలను ఆదివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నర్తనం శిష్య బృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్యప్రదర్శన ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ సురభీ వాణిదేవి, సినీనటి కృష్ణవేణి, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, అనూరాధ, శ్రీనివాస్‌రావు, అణిమాస్టార్ తదితరులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి వార్షికోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు ఎమ్మెల్సీ సురభీ వాణీదేవి, సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ ప్రాచీన లలిత కళలు మన పూర్వీకులు ప్రసాదించిన వరప్రసాదమని ఆ కళల పరిరక్షణకు నాట్య గురువులు కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకురాలు,నాట్యగురువు వర్షిణిని అభినందించారు. సభకు ముందు నాట్యకారిణులు ప్రదర్శించిన నృత్యప్రదర్శన ఆకట్టుకున్నది.

బాగ్‌అంబర్‌పేట డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు కవితాశ్రీనివాసరావు కుమారుడు మణి వరుణ్ వివాహం ఆదివారం కొంపల్లిలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దంపతులు, డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు సీహెచ్ చంద్రమోహన్, వి.రవీందర్‌రావు, శ్రీరాములు ముదిరాజ్, ఎర్రబోలు నర్సింహారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. – అంబర్‌పేట, ఏప్రిల్ 13

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల అభివృద్ధికి కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న గుజ్జ కృష్ణ, కోలా జనార్దన్ తదితరులు

కాచిగూడ, ఏప్రిల్ 13: బీసీల పోరాటల ఫలితమే ప్రభుత్వం దిగివచ్చి బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించడానికి అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అన్నారు. సామాజిక ప్రజాస్వామ్య మహిళ సమాఖ్య చైర్మన్‌గా గోగులమండ స్వరూపను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కాచిగూడలో విలేకరుల సమావేశంలో సామాజిక ప్రజాస్వామ్య జేఏసీ సంఘం చైర్మన్ కోలా జనార్దన్‌తో కలిసి గుజ్జ కృష్ణ మాట్లాడుతూ.. బీసీ బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని కేంద్రంపై పెద్ద ఎత్తున పోరాటం చేయాలని సూచించారు. మహిళలకు కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసిందని, అయితే ఈ బిల్లులో సగభాగం ఉన్న బీసీ మహిళలకు సబ్ కోటాను కల్పించకపోవడం దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపార, పారిశ్రామిక రంగాలలో మహిళలు ఎదగడానికి ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, నందగోపాల్, గోపి, ఉదయనేత తదితరులు పాల్గొన్నారు.

సరోజినీ దేవి కంటి ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

మెహిదిపట్నం సరోజినీ దేవి కంటి ఆస్పత్రిని ఆదివారం నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ మాజీద్ హుస్సేన్ సందర్శించారు. రోగులకు పండ్లను పంపిణీ చేశారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. – మెహిదీపట్నం ఏప్రిల్ 13

క్రీడాకారులకు సన్మానం

బాక్సింగ్ విజేతలను సత్కరించిన రాజ్‌నారాయణ ముదిరాజ్

అబిడ్స్, ఏప్రిల్ 13 : యువత విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ అన్నారు. ఆదివారం పూల్ బాగ్ చమన్ జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో జాతీయ బాక్సింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన కుమారి భవాని, బ్రాన్స్ మెడల్ సాధించిన హెచ్. అభి లకు ప్రశంస పత్రంతోపాటు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నారాయణ ముదిరాజ్‌మాట్లాడుతూ విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల మానసిక ఒత్తిడి నుండి బయట పడవచ్చు అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలలో పాల్గొనాలని అన్నారు. ఈనెల ఏప్రిల్ 19వ తేదీన ఉత్తరప్రదేశ్‌లో జరిగే నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ఏడవ యూత్ అండర్ 19 మెన్ అండ్ విమెన్ పోటీలకు ఎన్నికైన కుమారి భవాని ని ఫుల్‌బాగ్ చమన్ జీహెచ్ఎంసీ గ్రౌండ్స్ బాక్సింగ్ కోచ్‌లు ప్రతాప్, ప్రదీప్, మహర్షి లు అభినందించారు. గ్రౌండ్ క్రీడాకారులు, మరియు వాకర్ అసోసియేషన్ సభ్యులు ఎస్. సురేందర్, ఈ. గిరీశ్‌రంగరాజు ప్రభు, తీగల నరేందర్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు అభినందనలు తెలిపారు.

టెక్ మహీంద్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ

బన్సీలాల్ పేట్, ఏప్రిల్ 13 : టెక్ మహీంద్రా ఫౌండేషన్ ఫర్ డిజిటల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో వివిధ సాఫ్ట్ వేర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. సికింద్రాబాద్ లోని క్లాక్ టవర్ సమీపంలోని సంస్థ కార్యాలయములో ప్రస్తుతం మార్కెట్‌లో ఎంతో డిమాండ్ ఉన్న గ్రాఫిక్ డిజైన్, జావా ఫుల్ స్టాక్, డిజిటల్ మార్కెటింగ్ కోర్స్ లో 3 నెలల నైపుణ్య శిక్షణ, ప్లేసెమెంట్ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్, డిప్లొమా, గ్రాడ్యుయేషన్, ఇంజినీరింగ్ చదివిన 20 నుంచి 30 ఏండ్ల వయస్సు గల యువతీ యువకులు ఈ కోర్స్ ల్లో అడ్మిషన్ పొందవచ్చునని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 73373 32605,73306 13724 లలో సంప్రదించాలని కోరారు.

కాంట్రాక్ట్ టీచర్స్ ని రెగ్యులరైజ్ చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ : తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని యూనివర్సిటీల కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. వారం రోజులుగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటి వరకు తమకు ఎలాంటి హామీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించేందుకు ఉస్మానియా యూనివర్సిటీలో వివిధ యూనివర్సిటీల కాంట్రాక్ట్ అధ్యాపక సంఘాల ప్రతినిధులు సమావేశమయ్యారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ ఇకపై అన్ని యూనివర్సిటీలలో ఉద్యమాలను ఉధృతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే మంగళవారం (15-04-2025) రోజు నిరవధిక సమ్మెకు నోటీసు ఇచ్చి యూనివర్సిటీలలో ధర్నా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని వివరించారు. 16, 17 తేదీలలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద రెండు రోజులు మహా ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. 19వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ధర్మతేజ (ఓయూ), డాక్టర్ వేల్పుల కుమార్ (ఓయూ), డాక్టర్ ఉపేందర్ (మహిళా విశ్వవిద్యాలయం), డాక్టర్ విజేందర్‌రెడ్డి (ఓయూ) , డాక్టర్ చిర్రరాజు (కేయూ), డాక్టర్ తాళపల్లి వెంకటేష్ (ఓయూ), డాక్టర్ రామేశ్వర్(ఓయూ), డాక్టర్ శ్రీధర్ రెడ్డి (పీయూ) తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండ లో నేడు మెగా రక్తదాన శిబిరం

మెహిదీపట్నం, ఏప్రిల్ 13 : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం గోల్కొండ పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని సీఐ సైదులు తెలిపారు. గోల్కొండ రేతి గల్లీలో నిర్వహించనున్న ఈ రక్తదాన శిబిరాన్ని దక్షిణ పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్, అదనపు డీసీపీ ఇక్బాల్ సిద్ధికి, గోల్కొండ ఏసీబీ సయ్యద్ ఫయాజ్ లతో కలిసి ప్రారంభిస్తారని చెప్పారు. యువకులు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐ సైదులు కోరారు.

మద్యం సేవించిన వ్యక్తి మృతి

కాచిగూడ, ఏప్రిల్ 13 : ఓ వ్యక్తి మద్యం సేవించి ఫుట్‌పాత్‌పై పడి మృతి చెందిన ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (40) శనివారం రాత్రి కాచిగూడ స్టేషన్ రోడ్ లోని భూమన్న లైన్ పక్కన ఫుట్ పాత్ పై మద్యం సేవించి పడి ఉన్నాడు. బాటసారుల ఫిర్యాదుతో కాచిగూడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా దావఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్ఐ తెలిపారు. వివరాల కోసం 87126 60542లో సంప్రదించాలని కోరారు.

వ్యక్తి మృతి

కాచిగూడ, ఏప్రిల్ 13: అనారోగ్యంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ పి. రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(45)కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం ఫుట్‌పాత్‌పై అనారోగ్యంతో మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై ఆకుపచ్చ రంగు చొక్క, కాకి రంగు ప్యాంటు ధరించి, ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. వివరాల కోసం 8712 660 543 లో సంప్రదించాలని ఎస్సై కోరారు.

ఏసీ, ఫ్రిడ్జ్, రిపేరింగ్ లో శిక్షణ

బన్సీలాల్ పేట్, ఏప్రిల్ 13: జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏసీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషీన్, గీజర్ ల రిపేరింగ్‌లో ఉచిత శిక్షణ అందిస్తున్నామని సంస్థ మేనేజింగ్ ట్రస్టీ నర్సింహ మూర్తి తెలిపారు. ముషీరాబాద్ చౌరస్తాలో ఉన్న కేంద్రంలో ఏప్రిల్ 15 నుంచి నూతన బ్యాచ్ ప్రారంభం అవుతుందని, ఇతర వివరాలకు సెల్ నంబర్ 81068 87523 లో సంప్రదించాలి.

క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

కేంద్ర మంత్రికి సమస్యలను వివరిస్తున్న బి. లక్ష్మయ్య

కాచిగూడ, ఏప్రిల్ 13: కేంద్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి.లక్ష్మయ్య విజ్ఞప్తి చేశారు. వివిధ క్రీడలకు కేంద్రం ప్రాముఖ్యత ఇవ్వాలని కోరుతూ కేంద్ర మంత్రి మన్ సుఖ్ మాండవీయకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో వివిధ క్రీడల్లో ప్రావీణ్యం పొందిన ఎంతోమంది క్రీడాకారులు ఉన్నారని, వారి నైపుణ్యాన్ని వెలికి తీయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని ఆయన కోరారు.

అంబేద్కర్ విగ్రహాన్ని కడిగిన నల్లకుంట కార్పొరేటర్

నల్లకుంట సత్యానగర్‌లో గల అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రంగా కడిగిన కార్పొరేటర్ వై. అమృత తదితరులు

అంబర్‌పేట, ఏప్రిల్ 13 : ఈ నెల 14న జరిగే అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం నల్లకుంట డివిజన్ సత్యానగర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని డివిజన్ కార్పొరేటర్ వై.అమృత ఆదివారం శుభ్రం చేసి నీటితో కడిగారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం డా.బీఆర్ అంబేద్కర్‌ను గౌరవిస్తూ పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంటులో పెట్టింది తమ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వనం రమేశ్, నాయకులు కె.జె.బాబు, కిశోర్‌కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

టోలిచౌకిలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

ప్రజల సౌకర్యం కోసం చేపట్టే అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. ఆదివారం టోలిచౌకి చౌరస్తాలో ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ పర్యటించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌరస్తాలో అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. – మెహిదీపట్నం, ఏప్రిల్ 13

అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ 13: అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలని తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ వెల్ఫేర్ అసోసియేషన్, దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గాలికి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ వెల్ఫేర్ అసోసియేషన్, దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసైన్డ్ భూముల హక్కులకై ఈనెల 19వ తేదీన నిర్వహించి తలపట్టిన మహా ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1977 పీఓటీ చట్టాన్ని రద్దు చేయాలని, జీహెచ్ఎంసీ పరిధిలో బస్తీలలోని ఇండ్లను క్రమబద్ధీకరించాలని, ఆన్‌లైన్‌లో రిజిస్టర్ కానీ అసైన్డ్ భూములను వెంటనే ఆన్‌లైన్ చేయాలని, అన్యాక్రాంతమైన భూములను తిరిగి ఆసైన్డ్ దారులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 20 లక్షల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములు ఉన్నాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి విజయ ఆర్య క్షత్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రోళ్ల శివయ్య, సలహాదారులు సుదర్శన్ రావు, సీపీఎం నేత వెంకట్ రాములు, పద్మ పాల్గొన్నారు.

పార్కులను అభివృద్ధి చేస్తాం

పద్మారావునగర్ పార్కులో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని

బన్సీలాల్ పేట్, ఏప్రిల్ 13 : సనత్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేసి ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకున్నానని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం పద్మారావునగర్ జీహెచ్ఎంసీ పార్క్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అన్ని రకాల అభివృద్ధి పనులు చేపట్టి పార్కును అద్భుతంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. పార్క్ సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకొస్తూ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్న పార్క్ కమిటీ సభ్యులను అభినందించారు. పార్కులో అసాంఘిక కార్యకలాపాలు, ఆకతాయిల ఆగడాలను అరికట్టడానికి తన సొంత ఖర్చులతో సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడి బాల్‌రెడ్డిని ఆయన అభినందించారు. అనంతరం పార్క్ వద్ద ముక్కా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ పేట్ కార్పొరేటర్ కుర్మ హేమలత, పార్క్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చంద్రశేఖర్, లాయక్, చక్రధర్ యాదవ్, జీకే రావు పాల్గొన్నారు.

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No.364 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
K.Krishnaiah and Others ...OPPONENTS
NOTICE
1. K. Krishnaiah S/o Balaiah, Aged: 52 years, Occ: Assistant Reserved Sub-Inspector No.1757, O/o. PS Rachakonda, Ambarpet, Hyderabad Cell No. 9959665092.
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Maha bubnagar On **19-04-2025** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232